క్లుప్తంగా

వైభవంగా శోభనగిరి ప్రదక్షిణ



ఆగిరిపల్లి: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతోన్న స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివార్ల కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి గిరి ప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు విశేష అర్చన, భోగభాగ్యాలు, భక్తుల విష్ణు సహస్రనామం స్తోత్ర పారాయణతో గిరిప్రదక్షిణను గోవింద నామ స్మరణల మధ్య భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం భక్తులకు ఉభయ దాతల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రదక్షిణను ఆలయ ఈవో భవాని పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో చిలుకు ద్వాదశి



గంపలగూడెం: చిలుకు ద్వాదశి పర్వదినోత్సవాన్ని శుక్రవారం మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంపలగూడెం సీతారామ చంద్ర స్వామి ఆలయంలో అర్చకులు దేవయజనం శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. సంప్రదాయబద్ధంగా జొన్న కర్రలతో చిలుకు తొక్కి భక్తులు చల్లుకొన్నారు. చిలుకు చల్లుకొంటే ఆరోగ్యవంతులుగా ఉంటారని భక్తుల నమ్మకం.

కాలినడకన ద్వారకా తిరుమలకు పయనం



చాట్రాయి: విస్సన్నపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన 15 మంది మహిళలు మొక్కుబడులు తీర్చుకునేందుకు కాలినడకన శుక్రవారం ద్వారకాతిరుమల బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా చాట్రాయి శివాలయం, ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల అందజేత



ఆగిరిపల్లి: మండలంలోని సీతారాంపురంలో భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యాన 51 మందికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లను రాష్ట్ర పెరిక కార్పొరేషన్ డైరెక్టర్ అత్తి పార్వతి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ తీసుకున్న నూతన వినియోగదారులకు గ్యాస్ సురక్షితంగా, పొదుపుగా వాడకంపై వివరించారు. నూతన గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అత్తి మురళి, భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ నిర్వాహకులు పాలడుగు శ్రీనివాస్‌రావు, వినియోగదారులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి

వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమాల్లో నేతలు



చంద్రుపట్లలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మెర్సీవనజాక్షి, ప్రజాప్రతినిధులు

చంద్రాల(మైలవరం): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు తెలిపారు. మండలంలోని చంద్రాల గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ జే జ్యోతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రాల గ్రామంలో రూ.45.61 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ జ్యోతి, మార్కెట్ యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సర్నాల తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు గర్నేపూడి వెంకట్రావు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాములూరులో..

దాములూరు(ఇబ్రహీంపట్నం): దాములూరులో వై ఏపీ నీడ్స్ జగన్ పల్లెకుపోదాం కార్యక్రమం శుక్రవారం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి పథకాలు, లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు ఆవిష్కరించారు. కార్యకర్త ఇంటిలో పల్లెనిద్ర చేశారు. సర్పంచి చెరుకుమల్లి మధుసూదనరావు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు పఠాన్‌నాగుల్ మీరా, పీఏసీఎస్ చైర్మన్ సయ్యద్ జానీ, అప్పారావు పాల్గొన్నారు.

గొల్లమండల గ్రామంలో

ఏ.కొండూరు: మండలంలోని గొల్లమండల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని జెడ్పీటీసీ భూక్య గనియా, నాయకులు ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు పాలం ఆంజనేయులు, ఎంపీడీవో రజిని, నాయకులు కే చెన్నారావు, టీ సురేష్, డి.సతీష్, ఏ వెంకటరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్లపాడు గ్రామంలో..

ఆర్లపాడు(గంపలగూడెం): మండలంలోని ఆర్లపాడులో పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు నిర్వహించారు. పథకాల లబ్ధి వివరాల డిస్ ప్లే బోర్డును సర్పంచ్ కూరాకుల త్రివేణి, ఎంపీటీసీ సభ్యులు గడ్డం మరియమ్మ ఆవిష్కరించారు. కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యుడు కే శామ్యూల్, మాజీ ఎంపీపీ కోట దాసు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ నరసారెడ్డి, విక్కుర్తి నరసింహారావు, దుంపా వెంకటరెడ్డి, బొల్లా కరుణాకరరావు, కే ప్రసాద్, కే రామకృష్ణ, సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సామాజిక ప్రగతి

తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలతో సామాజిక అసమానతలు తొలగుతాయని తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి అన్నారు. తిరువూరు పట్టణంలోని 5,6 వార్డు సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగన్ సీఎం ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు మంజుల, రమాదేవి, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, నాయకులు చలమాల సత్యనారాయణ, రేగళ్ల మోహనరెడ్డి, పరసా నెహ్రూ, మందా శోభన్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు

చంద్రుపట్ల (విస్సన్నపేట): అర్హతే ప్రామాణికంగా పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. చంద్రుపట్ల గ్రామంలో పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎంపీపీ ఆవిష్కరించారు. సర్పంచ్‌లు బి.బాలకొండయ్య, దారావతు బోడి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, ఎంపీటీసీ దారావతు పాప, నాయకులు దారావతు సూర్య, మందపాటి సత్యనారాయణ రెడ్డి, దస్తగిరి, వెంకటరత్నం పాల్గొన్నారు.

నూజివీడు పట్టణంలో..

నూజివీడు: పట్టణంలోని ఒకటో వార్డులో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని తెలియజేసే బోర్డును వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. వార్డు పరిధిలో రూ.32.34కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు షేక్ రజియా బేగం, దాసరి మారు అప్పాజీ, నాయకులు షేక్ మస్తాన్ వలీ, నౌషీ, పల్లే లక్ష్మణరావు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు అందాలంటే జగనే రావాలి

నూజివీడు: సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగనే మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు అన్నారు. మండలంలోని బోర్వంచలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ కుంటం ఉదయరాజు, సచివాలయాల కన్వీనర్ శీదర్ల శాంతకుమార్, నాయకులు ఆరేపల్లి రాంబాబు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.13.50 కోట్ల లబ్ధి

ఆగిరిపల్లి: అడవినెక్కలంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పథకాల లబ్ధిని తెలిపే బోర్డును, పార్టీ జెండాను జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు ఆవిష్కరించారు. రూ.13.50 కోట్ల డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతిలో ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సర్పంచ్ వేము రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనకుమారి, గోళ్ల ఇస్సాక్, తోటకూర గోపి, రావిపూర్ల చంద్రరావు, లింగమనేని శివరాం, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే జగనన్న లక్ష్యం

ముసునూరు: గ్రామాల సమగ్ర అభివృద్ధే జగనన్న లక్ష్యమని జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజానాయన అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముసునూరు–2 గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీడీవో జి.రాణి ఆధ్యర్యాన పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. తెలిపే డిజిటల్ బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ కృష్ణకుమారి, నాయకులు తులిమెల్లి రంగారావు, దారగాని సుబ్బారావు, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు యోహాను, ఆరేపల్లి, ప్రవంతి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



చంద్రాలలో డిస్ ప్లే బోర్డు ఆవిష్కరణ



నూజివీడులో..

ఆటంకాలను అధిగమించి అభివృద్ధి చేశాం

ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

జి.కొండూరు: ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనాలాంటి మహా విపత్తు, అంతకన్నా ప్రమాదకరమైన ప్రతిపక్షపార్టీ కుట్రలను అధిగమించి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వంద శాతం విజయం సాధించారని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధి కవులూరు గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కవులూరు గ్రామం ఆదర్శమన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూడలేని దేవినేని ఉమామహేశ్వరరావు, అసత్యాలను ప్రచారం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. స్థాయికి మించి ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించే దేవినేని ఉమాని పిచ్చాస్పత్రికి తరలించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవినేని ఉమా తీరు దొంగే దొంగా దొంగా అని అరచినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఉమా ఇకనైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని లేదంటే ప్రజలు శాశ్వతంగా రాజకీయాలకు దూరం పెడతారని హెచ్చరించారు. మైలవరం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సహకరిస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి వందశాతం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కవులూరులో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వసంత

రూ.3.7 కోట్లతో అభివృద్ధి

కవులూరు గ్రామంలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం–2, రూ.30 లక్షలతో కవులూరు నుంచి కొండపల్లి వరకు సీసీ రోడ్డు, రూ.40 లక్షలతో బోర్లు, సీసీ రోడ్లు, రూ.2 కోట్లతో నిర్మాణం పూర్తయిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా కవులూరు నుంచి కొండపల్లి వరకు రూ.60 లక్షలతో ఏర్పాటు చేయనున్న రెండో దశ సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఓటర్ల జాబితా పరిశీలించిన ఆర్డీవో

గాదెవారిగూడెం(గంపలగూడెం): మండల పరిధిలోని గాదెవారిగూడెంలో ఓటర్ల జాబితాను, ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా సవరణలో అందిన దరఖాస్తులను తిరువూరు ఆర్డీవో మాధవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత జాబితాలో పలు ఓటర్లకు సంబంధించిన వివరాలను అడిగి వారు స్థానికంగా ఉంటుంది లేనిది ఆరా తీశారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా తొలగింపునకు అందిన ఫారం (7)లను ఆమె స్వయంగా పరిశీలించారు. నిబంధనలు పాటించిన తర్వాతే తొలగింపుపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, బీఎల్వో సీతామహాలక్ష్మి, సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గాదెవారిగూడెంలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీఓ మాధవి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మైలవరం: మైలవరంలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జి.రమేష్‌బాబు తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు బాబా జయంతి వేడుకలు

ఏ.కొండూరు: మండలంలోని చీమలపాడు ఏఏఎంటీకే దర్బార్‌లో హజరత్ సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి 87వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరి బాబా శుక్రవారం తెలిపారు. బాబా దివ్య సమాధి వద్ద పూలు, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తామన్నారు. అనంతరం దివ్య మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాబా జయంతి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

3న ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన

మైలవరం: ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన కార్యక్రమం డిసెంబర్ 3న పూరగుట్టకు వెళ్లే రహదారిలోని ఏరువ గురవారెడ్డి మామిడి తోటలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు కాజా బీమా వెంకట మహేశ్వరరావు, రేపాక శ్రీనివాసరావు, చామర్తి వెంకట కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం శ్రీసత్యనారాయణస్వామి వ్రతం, అనంతరం ఆటపాటలు పోటీలు, మధ్యాహ్నం భోజనాలు ఉంటాయన్నారు. మాలదారులకు ప్రత్యేక భోజన వసతి, రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

నూజివీడు: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని వెంకట రామారావు డిమాండ్ చేశారు. కేంద్ర జాతీయ కార్మిక సంఘాలు, రైతు సమన్వయ వేదిక కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 27, 28 తేదీల్లో విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక నూజివీడు అమర భవన్‌లో ఏఐటీయూసీ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అక్కినేని రాజా, చాట్ల పుల్లారావు, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి

మునుకుళ్ల(తిరువూరు): ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు రాష్ట్రప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినందున రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాల్లోనే విక్రయించాలని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి సూచించారు. మండలంలోని మునుకుళ్ల రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ క్రాప్‌తో పంటలను అనుసంధానం చేసి అన్ని పథకాలను ఆర్బీకేల ద్వారా అందిస్తున్నామన్నారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ వెంకటకృష్ణ, జెడ్పీటీసీలు యరమల రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఏవో పద్మ పాల్గొన్నారు.



మునుకుళ్ల ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఎన్టీటీపీఎస్‌లో కాలుష్యం నివారణకు చర్యలు

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యం నివారణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆ సంస్థ చీఫ్ ఇంజినీర్ పి.నవీన్‌గౌతమ్ తెలిపారు. కాలుష్యంపై ఓ పత్రికలో(సాక్షి కాదు) వచ్చిన కథనానికి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీఎంఈటీ భూగర్భ జలాలు పరీక్షించి నిర్దిష్ట పరిమితిలోపే లోహాలు ఉన్నాయని నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు. కండెన్సర్ నుంచి విడుదల చేస్తున్న వేడినీటితో జలచరాలకు ఎటువంటి నష్టం లేదని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారు పరిశీలించి నివేదిక ఇచ్చారన్నారు. అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధన ప్రకారం బూడిద చెరువు నుంచి ఫ్లైయాష్ తరలింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిసర గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పశువుల సంరక్షణకు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ జెన్‌కో నియమించిన ఎన్టీపీసీ నిపుణుల కమిటీ సూచనల మేరకు అన్ని యూనిట్ల వార్షిక మరమ్మతులు చేపట్టాలని ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు ఈనెలాఖరు నుంచి యూనిట్ల మరమ్మతులు మొదలు పెడతామని ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

నూజివీడు: ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా ఆలోచించాలని డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య జానకిరామ్ సూచించారు. పట్టణంలోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ప్రయోగాల్లో భాగంగా సేంద్రియ కూరగాయల సాగు, జీవన నియంత్రణ పద్ధతులు, జీవన ఎరువుల వాడకం, వాణిజ్య నర్సరీ లాన్ పెంచడం తదితర వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు చక్కగా విని వారి సూచనలు, సలహాలను పాటించాలన్నారు. అనంతరం కళాశాల, వసతి గృహాల్లోని సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.



నూజివీడులోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో వీసీ జానకిరామ్

నేడు వైఎస్సార్ అర్బన్ హెల్త్‌సెంటర్ ప్రారంభం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాలిటీలో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. 2020వ ఏడాది జనవరిలో కొండపల్లి, ఇబ్రహీంపట్నం జంట గ్రామాలను కలిపి ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేసింది. 60వేల జనాభా కలిగిన కొండపల్లి మున్సిపాలిటీలో రూ.1.60 కోట్లుతో రెండు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇబ్రహీంపట్నంలో ఇప్పటికే ఒక అర్బన్ పీహెచ్‌సీ రూ.80 లక్షలతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తుంది. కొండపల్లిలో రెండో యూపీహెచ్‌సీ స్థలం సమస్యతో ఆలస్యమైంది. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేక దృష్టితో రెండో యూపీహెచ్‌సీ రూ.80 లక్షలతో నిర్మాణం చేపట్టారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించనున్నారు. పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్లతో మాతా శిశు మరణాలు నివారణ, సుఖ ప్రసవాలు, మధుమేహం, బీపీ, ఫిట్స్, ఆస్తమా, జ్వరాలు తదితర 65 రకాల వ్యాధులు, వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారు. వైద్య పరీక్షలతో పాటు 206 రకాల మందులు ఉచితంగా అందిస్తారు. ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్, డ్రెస్సింగ్ రూమ్, ఫార్మసీ, కౌన్సిలింగ్ రూమ్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగం వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి. పురుషులు, మహిళలకు ప్రత్యేక జనరల్ వార్డులు ఉన్నాయి.



కొండపల్లిలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్

ఎస్టీయూ రెడ్డిగూడెం కార్యవర్గం ఎన్నిక

రెడ్డిగూడెం: స్థానిక రెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి.అనిల్‌కుమార్, ఎస్‌కే హబీబుల్లాను తిరిగి ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అనుగ్రహ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్, హబీబుల్లా మాట్లాడుతూ.. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందంజలో ఉందని తెలిపారు. కార్యక్రమానికి సంఘ నాయకులు కె.శ్రీనివాసరావు, పి.రవి, ఎం.ఆదాం, పి.ప్రేమ్‌కుమార్, బి.నరసింహారావు, వి.చంద్రయ్య, ఎం.శేఖర్‌రెడ్డి, వై.పిచ్చయ్య, పవన్, ద్వారకనాథ్, అంజన, నాగమణి, రజిని, శ్యామల దుర్గ, యాని, దుర్గాభవాని పాల్గొన్నారు.



ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి

నూజివీడు: ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్, రవాణా శాఖ నిబంధనలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి హెచ్చరించారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆటోవాలాలకు ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, అలాగే పాఠశాల విద్యార్థులను ఎక్కించుకుని అతివేగంగా వెళ్లొద్దని సూచించారు. ఆటోకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఎల్లప్పుడు దగ్గర ఉండాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడిపితే ఆటోలను సీజ్ చేస్తామని, ప్రధాన రహదారులపై రోడ్డుకు అడ్డంగా ఆకస్మాత్తుగా ఆటోలను యూ టర్న్ తీసుకుంటున్నారని అలా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శాగం రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో..

నూజివీడు: రహదారి ప్రమాదాల నివారణకు ఆటోవాలాలు రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ సూచించారు. మండలంలోని ఆటో యూనియన్ నాయకులు, ఆటోవాలాలకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటోవాలాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. విద్యార్థులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు.